https://teluguislam.net



# సమాధిలో ప్రశ్నోత్తరాల వేళ మృతుని పరిస్థితి?!

## 77వ అంశం :

సమాధిలో ఖననం చేయబడిన తర్వాత ఆత్మ తిరిగి మనిషి శరీరంలోకి పంపటం జరుగుతుంది. ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి కనుక ప్రతి మనిషికీ బుద్ధి, తెలివి కూడా ఇవ్వటం జరుగుతుంది.

عَنْ عَبْدِ اللّٰهِ بْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُمَا اَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ ذَكَرَ فَتَّانَ الْقَبْرِ فَقَالَ عُمَرُ وَ اَتُرَدُّ عَلَيْنَا عُقُوْلُنَا يَا رَسُوْلَ اللّٰهِ ﷺ ؟ فَقَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ (( نَعَمْ كَهَيْئَتِكَ الْيَوْمَ )) فَقَالَ عُمَرُ : بِفِيْهِ الْحَجَرُ )) رَوَاهُ اَحْمَدُ وَالطَّبْرَانِيُّ ... (حسن)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) సమాధి దూతల గురించి చెప్పినప్పుడు, ఉమర్ (రజి) "దైవప్రవక్తా! మనకు అప్పుడు ఈ బుద్ధీ జ్ఞానాలు తిరిగి ఇవ్వబడతాయా?" అని అడిగారు. అందుకాయన "అవును ఇప్పుడు మీకున్న బుద్ధీ జ్ఞానాలు (సమాధిలోనూ) ఇవ్వబడతాయి" అని చెప్పారు. అందుకు ఉమర్ (రజి) మరయితే దూత నోట్లో రాయే (అంటే నేనతని నోరు మూయిస్తాను)" అని అన్నారు. (తబ్రానీ - హసన్)[1]

عَنْ عُمَرَ بْنِ الْخَطَّابِ رَضِيَ اللّٰهُ عَنْهُ لَمَّا اَخْبَرَ النَّبِيُّ ﷺ بِفِتْنَةِ الْمَيِّتِ فِيْ قَبْرِهٖ وَ سُؤَالِ مُنْكَرٍ وَ نَكِيْرٍ وَ هُمَا مَلَكَانِ قَالَ لَهٗ يَا رَسُوْلَ اللّٰهِ ﷺ اَ يَرْجِعُ اِلَيَّ عَقْلِيْ ؟ قَالَ (( نَعَمْ )) قَالَ اِذًا اَكْفِيْكُهُمَا وَ اللّٰهِ ! لَئِنْ سَاَلَانِيْ سَاَلْتُهُمَا فَاَقُوْلُ لَهُمَا اِنَّ رَبِّيَ اللّٰهُ ! فَمَنْ رَبُّكُمَا اَنْتُمَا ؟ . رَوَاهُ الْبَيْهَقِيُّ

హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తన అనుచరులకు సమాధిలో పరీక్షించబడటం గురించి, మున్కిర్ నకీర్‌ల ప్రశ్నోత్తరాల గురించి చెప్పినప్పుడు ఆయన "దైవప్రవక్తా! అప్పుడు నాకు నా బుద్ధీ జ్ఞానాలు తిరిగి లభిస్తాయా?" అని అడిగారు. అందుకు దైవప్రవక్త(సల్లం) "లభిస్తాయి" అన్నారు. అప్పుడు ఉమర్ (రజి) "మరయితే ఆ ఇద్దరు (మున్కిర్, నకీర్) లకు నేనొక్కణ్ణే చాలు. దైవసాక్షి! ఆ దూతలు గనక నన్ను (నీ ప్రభువు ఎవరు అని) అడిగితే నేను "నా ప్రభువు అల్లాహ్! మరి మీ ప్రభువు ఎవరు? అని అడుగుతాను" అని అన్నారు. (బైహఖీ)[2]

గమనిక: సమాధిలో ప్రశ్నోత్తరాల వేళ ఆలోచించి అర్థం చేసుకొని జవాబు చెప్పటం కోసం చనిపోయిన మనిషికి తిరిగి బుద్ధిజ్ఞానాలు ఇవ్వటం జరుగుతుంది. కాని ఏమైనప్పటికీ సమాధి జీవితం ఇహలోక జీవితం కన్నా భిన్నమైనది. కనుక ఆ స్థితి ఇహలోక స్థితిలాగానే ఉంటుందని భావించటం సరైనది కాదు. ఆ స్థితి గురించి అల్లాహ్‌కు తప్ప మరెవరికీ తెలియదు.

---

1) ముహియుద్దీన్ దీబ్‌గారి అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ నాల్గోవ సంపుటి 5217వ హదీసు.

2) ఇమామ్ ఖుర్తుబీగారి తజ్‌కిరహ్ గ్రంథం.